తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్తా జిల్లాకేంద్రంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమెను జిల్లా ఆర్యవైశ్య మహాసభ అడిషన్ జనరల్ సెక్రటరీ మార ప్రభు జిల్లాకేంద్రంలోని తన ఇంటికి ఆహ్వానించి, కుటుంబసభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు.

– వినాయక్‌నగర్, జూలై 13

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ కులస్తులు

ఖలీల్‌వాడి, జూలై 13 : కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 నుంచి 27వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారుల ద్వారా సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించినట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెతుకు శివకుమార్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని ముదిరాజ్ భవనంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, కనకయ్య సభ్యులు బాలరాజ్, రవిరాజ్, శ్రీనివాస్, సతీశ్, రఘురాం, భూమయ్య, కృష్ణ, నడ్పి సాయి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సహారా కార్యవర్గం ప్రమాణ స్వీకారం

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథులు, కార్యవర్గం

ఖలీల్‌వాడి, జూలై 13 : లయన్స్‌క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సహారా కార్యవర్గం జిల్లాకేంద్రంలోని సందీప్‌గార్డెన్‌లో శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్‌క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ గవర్నర్ శ్యాంకుమార్, గౌరవఅతిథిగా డాక్టర్ కవితారెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ హన్మంత్‌రావు హాజరై కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా నరసింహారావు, కార్యదర్శిగా ధనుంజయ్‌రెడ్డి, కోశాధికారిగా అహ్మద్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో బసవేశ్వర్‌రావు, పెంటయ్య, వీరేశం గుప్తా, నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వద్ద వృథానీటిని పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

కందకుర్తిలో తాగునీరు కలుషితం

- అస్వస్థతకు గురవుతున్న ఇందిరమ్మ కాలనీవాసులు
- భగీరథ నీటి నమూనాలను సేకరించిన అధికారులు
- 'ప్రత్యేక పాలన'పై గ్రామస్తుల అసహనం

రెంజల్, జూలై 13 : మండలంలో కందకుర్తి గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో తాగునీరు కలుషితమవుతున్నది. వారం రోజులుగా ఆ నీటినే తాగుతుండడంతో పలువురు అస్వస్థతకు గురై దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మిషన్ భగీరథ నీటి నమూనాను సేకరించేందుకు వచ్చిన కేంద్ర బృందంపై స్థానికులు ప్రశ్నల వర్షం కురిపించారు. సంబంధిత అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని, దీంతో తాగునీరు కలుషితమై రోగాల బారిన పడుతున్నామని బృందం సభ్యులకు వివరించారు. మీరు వస్తున్నారని మంచినీటిని వదిలారని తెలిపారు. ఇంటింటికీ సరఫరా చేసే మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ చాంబర్ వద్ద మురికి పేరుకుపోవడాన్ని అధికారులు గమనించారు. వెంటనే శుభ్రం చేయించి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామని ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈఈ గబ్బర్‌సింగ్, కార్యదర్శి సతీశ్ చంద్ర స్థానికులకు భరోసా ఇచ్చారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యలు, పాలన వ్యవస్థను పట్టించుకోకపోవడంపై గ్రామ ప్రత్యేక పాలన అధికారి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

సుభాష్‌నగర్/ ఖలీల్‌వాడి, జూలై 13 : వారాహీ నవరాత్రుల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని దుబ్బలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన శనివారం నిర్వహించారు. వారాహీ అవతార ప్రాశస్త్యం, కుంకుమపూజ ప్రాధాన్యతను వేద పండితులు మహిళలకు వివరించారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందజేత

డిచ్‌పల్లి, జూలై 13 : ఎస్‌బీఐ ఆర్‌సెటీ ఆధ్వర్యంలో జనరల్ ఈడీపీ శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీపీఎం సాయిలు హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులకు స్కూల్ డ్రెస్‌లు కుట్టే పని అప్పగిస్తున్నామని, శిక్షణ పూర్తిచేసుకున్న వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాపారాల నిర్వహణ కోసం రుణాలు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులు

వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. బోరుమోటర్లు ఉన్న కొంత మంది రైతులు ఇప్పటికే వరినాట్లు వేశారు. మిగతా రైతులు వరుణుడి రాకకోసం ఎదురు చూస్తున్నారు. మండలంలో శుక్రవారం కురిసిన ఓ మోస్తరు వర్షంతో ఇదివరకే దుక్కిదున్ని నారు పోసి ఉంచిన రైతులు శనివారం వరినాట్లు వేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతులు కోరుతున్నారు.

– ధర్పల్లి, జూలై 13

కొనసాగుతున్న డిగ్రీ వన్‌టైమ్ బ్యాక్‌లాగ్ సెమిస్టర్ పరీక్షలు

డిచ్‌పల్లి, జూలై 13 : టీయూ పరిధిలో వన్‌టైం చాన్స్ (సీబీసీఎస్) బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ కోర్సులకు 5, 6 సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు 12వ రోజు శనివారం ప్రశాంతంగా కొనసాగాయి. నిజామాబాద్‌లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల – కామారెడ్డి, ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల – బాన్సువాడ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల –ఆర్మూర్‌లో నిర్వహించిన పరీక్షలకు ఉదయం 44 మంది విద్యార్థులకు 41 మంది, మధ్యాహ్నం నిర్వహించిన 96 మంది విద్యార్థులకు 90 మంది హాజరైనట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ గంటా చంద్రశేఖర్ తెలిపారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఇద్దరు డిబార్ అయినట్లు వెల్లడించారు.

78.35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

కోటగిరి, జూలై 13 : మండలకేంద్రంలోని ఓ రైస్‌మిల్లులో 78.35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లారీని పట్టుకున్నట్లు డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి నిఖిల్‌రాజ్ పట్టుకున్నారు. కోటగిరిలోని రైస్‌మిల్లుకు అక్రమంగా పీడీఎస్ బియ్యం లారీ లోడ్‌తో వస్తుందన్న సమాచారం మేరకు శనివారం తెల్లవారుజామున దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. నాందెడ్ నుంచి బియ్యాన్ని తీసుకువచ్చినట్లు డ్రైవర్ చెప్పాడని, కానీ లారీలో ఉన్న పీడీఎస్ బియ్యం నిజామాబాద్ నుంచే వచ్చాయని వెల్లడించారు. లారీతోపాటు బియ్యాన్ని పోలీసులకు అప్పగించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు.

ఈవోలకు పదోన్నతి

సుభాష్‌నగర్, జూలై 13 : దేవాదాయశాఖలో పనిచేస్తున్న ఈవోలకు ఆరేండ్ల తర్వాత పదోన్నతి లభించింది. 11 మంది ఈవోలకు పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇద్దరి ఈవోలకు పదోన్నతి లభించింది. గ్రేడ్–2 ఈవోగా ఉన్న శ్రీరామ్ రవీందర్ గుప్తాకు గ్రేడ్ –1గా, గ్రేడ్ –3 గా ఉన్న ఈవోగా వేణుకు గ్రేడ్–2గా పదోన్నతులు లభించాయి. ప్రస్తుతం రవీందర్ గుప్తా శంభునిగుడి, మాధవ్‌నగర్ ఆలయాలతో పాలు మరో 11 ఆలయాలకు ఇన్‌చార్జ్ ఈవోగా ఉన్నారు. నీలకంఠేశ్వరాలయం, జెండా బాలాజీ ఆలయాలతోపాటు మరో 10 ఆలయాలకు ఇన్‌చార్జి ఈవోగా వేణు విధులు నిర్వహిస్తున్నారు. వీరితో పాటు మరో ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లకు గ్రేడ్ –3, గ్రేడ్ –2 ఈవోలుగా పదోన్నతులు రానున్నట్లు దేవాదాయశాఖ అధికారులు చెబుతున్నారు.

నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

- స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
- ఏఐఎస్ఏ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసేన్ జిత్

సమావేశంలో మాట్లాడుతున్న (ఏఐఎస్ఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసేన్‌జిత్

ఖలీల్‌వాడి, జూలై 13 : పేపర్ లీకేజీ విషయంలో నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, ఇందుకు కారణమైన ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసేన్‌జిత్ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బిహార్ పాలింగంజ్ ఎమ్మెల్యే, ఏఐఎస్ఏ జాతీయ మాజీ కార్యదర్శి సందీప్ సౌరవ్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేశ్ రాజాతో కలిసి మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15న నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకుడు ఉదయ్‌కిరణ్, ఏఐఎస్ఐ రాష్ట్ర నాయకులు కిరణ్‌కుమార్, అల్లి సాగర్, జ్వాలా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

విగ్రహావిష్కరణలో పాల్గొన్న వీడీసీ కార్యవర్గం

మోపాల్ (ఖలీల్‌వాడి), జూలై 13 : మోపాల్ మండలంలోని మంచిప్పలో వీడీసీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

ముప్కాల్, జూలై 13: మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన సంగేం ముత్యంకు పదిహేను రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. చికిత్స కోసం ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల రామచందర్ ఆధ్వర్యంలో రూ.21,500 ఆర్థిక సాయాన్ని శనివారం బాధిత కుటుంబీకులకు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సాయన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లోలం గంగాధర్, ఉపాధ్యాయులు మొట్టు రాజేశ్వర్, పుట్ట రాజేశ్వర్(తుక్కన్న), వేంపల్లి హోటల్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

పట్టణంలో ఎస్సీ గర్ల్స్ హాస్టల్ నిర్మించాలి

ఆర్మూర్ టౌన్, జూలై 13: పట్టణంలో ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజకొండ విఘ్నేశ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేశ్, పల్లపు శ్రావణ్ కుమార్, ప్రసాద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదం పంచని 'అశోక్‌సాగర్'

జిల్లాలోని ఎడపల్లి మండలం జాన్కంపేట్ శివారులో ఉన్న అశోక్‌సాగర్ అధ్వానంగా మారింది. ఒకప్పుడు అశోక్‌సాగర్‌కు పర్యాటకుల తాకిడి ఉండగా.. సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రస్తుతం ఆదరణ కరువైంది. పర్యాటక కేంద్రంగా మార్చడానికి అప్పటి కలెక్టర్ అశోక్‌కుమార్ ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం నిర్వహణలోపంతోపాటు బోటింగ్ సౌకర్యం లేకపోవడం, చిన్నపిల్లలు ఆడుకునే వస్తువులు లేకపోవడంతో సందర్శకుల సందడి కరువైంది.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

- బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని మృతుడి కుమార్తె ఫిర్యాదు

వినాయక్‌నగర్, జూలై 13 : తన తండ్రిపై కర్రతో దాడిచేయడంతో మృతిచెందాడని, ఇందుకు కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మృతుడి కుమార్తె పోలీసులకు ఫిర్యాదు చేసింది. రూరల్ ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన శివప్రసాద్ గౌడ్ (45)పై అదే గ్రామానికి చెందిన బైరి నర్సాగౌడ్ గత నెల 20న కర్రతో దాడిచేశాడు. ఈ ఘటనపై దాడికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి ఈనెల 11న నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. శివప్రసాద్ చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు. నార్త్ రూరల్ (సౌత్ రూరల్ ఇన్‌చార్జి) సీఐ సతీశ్‌కుమార్ జిల్లా దవాఖానలో మృతుడి కుటుంబీకులతో మాట్లాడి వివరాలను నమోదు చేసుకున్నారు. మృతుడి కుమార్తె అక్షయ ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై మహేశ్ నిందితుడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

సాలూరలో స్వచ్ఛ భారత్

పరిసరాలను శుభ్రం చేస్తున్న లైబ్రరీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు

బోధన్ రూరల్, జూలై 13: సాలూర మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ) వద్ద శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా లైబ్రరీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు స్వామిగౌడ్ మాట్లాడుతూ.. లైబ్రరీ పరిసర ప్రాంతాల్లో పిచ్చిగడ్డి పెరిగి ఇబ్బందిగా మారిందని దీంతో తొలగించినట్లు తెలిపారు. దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లైబ్రరీ సభ్యులు లింబూరి లక్ష్మణ్, సింగడి పాండు, బోర్ర గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ఆర్మూర్‌టౌన్, జూలై13: పట్టణంలోని పిప్రి కాలనీలో డెంగ్యూ మాసోత్సవాల్లో భాగం గా శనివారం ఇంటింటికీ తిరుగుతూ డెంగ్యూ, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించినట్లు ఆరోగ్య సూపర్ వైజర్ శాంత తెలిపారు. ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పారవేయించినట్లు పేర్కొన్నారు. హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, రాజవ్వ, అనురాధ పాల్గొన్నారు.

పిప్రి కాలనీలో నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్న వైద్యసిబ్బంది

హీరో కంపెనీ వ్యవస్థాపకుడు బ్రిజ్ మోహన్‌లాల్ ముంజాల్ వందో పుట్టిన రోజు సందర్భంగా వినాయక్‌నగర్‌లోని హీరో షోరూంలో సెంటీనియల్ సెలబ్రేషన్స్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కస్టమర్లకు స్క్రాచ్ కార్డులను అందజేశారు. ఇందులో కామారెడ్డి పట్టణానికి చెందిన లక్ష్మణ్ హీరో బైక్‌ను గెలుచుకోగా.. షోరూం యాజమానులు నల్లమహిపాల్‌రెడ్డి, నల్లా జయారెడ్డి, టీఎస్ఎం జగదీశ్‌రెడ్డి అందజేశారు.

– ఖలీల్‌వాడి, జూలై 13

డాక్టర్ అశోక్ సూర్యవంశీకి 'వైద్యరత్న' అవార్డు

డాక్టర్ అశోక్ సూర్యవంశీకి 'వైద్యరత్న' అవార్డును అందిస్తున్న భక్త రాందాస్ పదోతరం వారసుడు కంచర్ల శ్రీనివాస్, నిర్వాహకులు

బోధన్, జూలై 13: హైదరాబాద్‌లో ఉంటూ 'సంజీవన్ నేత్రాలయ'ను స్థాపించి వైద్య సేవలను అందిస్తున్న బోధన్ మండలం బెల్లాల్‌కు చెందిన డాక్టర్ అశోక్ సూర్యవంశీకి 'వైద్యరత్న' అవార్డు లభించింది. తన వైద్యాలయం ద్వారా అందిస్తున్న విశిష్టమైన వైద్య సేవలకుగానూ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కురుగంటి కళాక్షేత్రం ఈ అవార్డును ప్రకటించింది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ అశోక్‌కు ఈ అవార్డును భక్త రాందాస్ పదోతరం వారుసులు కంచర్ల శ్రీనివాస్ అందించి సన్మానించారు. అవార్డు గ్రహీత అశోక్ సూర్యవంశీ సోదరి సుజాత సూర్యవంశీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.

'అక్రమంగా పట్టాలు ఇచ్చారు..'

బోధన్, జూలై 13: ప్రభుత్వ మిగులు భూములకు అక్రమంగా పట్టాలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎడపల్లి మండలం జైతాపూర్‌కు చెందిన కరుటూరి రామాంజనేయ చౌదరి కోరారు. శనివారం ఆయన ఎడపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ఎడపల్లి మండలం జమలం శివారులో 37 ఎకరాల ప్రభుత్వ మిగులు భూములతోపాటు తన సొంత భూమి 32 ఎకరాలను తమ పేరిట అక్రమంగా పట్టాలు చేయించుకున్నవారిపై, ఇందుకు సహకరించిన అప్పటి రెవెన్యూ అధికారులపై రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై కలెక్టర్, ఇతర అధికారులకు ఆరేండ్లుగా ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఒక ప్రజాప్రతినిధి ఒత్తిడికి అప్పటి అదనపు కలెక్టర్, ఆర్డీవోతో పాటు మొత్తం ఆరుగురు అధికారులు అక్రమంగా ఈ పట్టాలను నలుగురు భూస్వాముల వారసులకు ఇచ్చారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని, తన భూమిని తనకు ఇప్పించాలని కోరుతూ ఇటీవల తాను మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు.

ఎస్సై మృతికి కారకులను శిక్షించాలి

మోర్తాడ్, జూలై13; దళిత యువ ఎస్సై శ్రీనివాస్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కమ్మర్‌పల్లి మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సై శ్రీనివాస్‌కు నివాళులు అర్పించారు. శ్రీనివాస్‌ను మానసికంగా హింసించి, వేధించి ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి కారకులైన సీఐ జితేందర్, కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, సుభాని, శేఖర్, శివనాగరాజ్‌పై చట్టరీత్యాకఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలెపు నర్సయ్య, గుర్రంనరేశ్, సాయన్న, చిన్నగంగారాం, రవి, ఆంజనేయులు, బాబురావు, నరేందర్, సన్నీ, శైలేందర్, దిలీప్, శ్రేయస్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలి** - కోటగిరి, జూలై 13 : ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ అన్నారు. కోటగిరిలోని ఎస్సీ, బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై శనివారం అవగాహన కల్పించారు. డెంగీ, మలేరియా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, ఏఎన్ఎం శ్రీదేవి. మంజుల, వార్డెన్ నరహరి పాల్గొన్నారు.
- **21న దాశరథి జయంతి సభ** - సుభాష్‌నగర్, జూలై 13 : ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య 99వ జయంతి సభను ఈనెల 21న జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో నిర్వహించనున్నట్లు జయంతి నిర్వహణ కమిటీ కన్వీనర్ సిర్పలింగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజా వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. భాషాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.
- **శ్రీచైతన్య పాఠశాలపై ఎంఈవోకు ఫిర్యాదు** - ఖలీల్‌వాడి, జూలై 13 : జిల్లాకేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న శ్రీచైతన్య స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవుల రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్నారని ఎంఈవో రామారావు విద్యార్థి సంఘాల నాయకులు ఫోన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పాఠశాలకు వెళ్లి తరగతులను బహిష్కరించారు. కార్యక్రమంలో టీవీయూవీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్‌సింగ్, గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు జైత్రాం రాథోడ్, టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు.
- **ఎడపల్లి మండల చైర్మన్‌గా లింగం:** ఎడపల్లి, జూలై 13: ప్రపంచ మానవ హక్కుల సంఘం ఎడపల్లి మండల చైర్మన్ గా మంగల్పాటి లింగం నియమితులయ్యారు. ఈ మేరకు సౌత్ ఇండియా ప్రపంచ మానవ హక్కుల సంఘం చైర్మన్ హన్మాగౌడ్ నియామక పత్రం అందజేశారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని లింగం ఈ సందర్భంగా పేర్కొన్నారు.
- **సెల్‌ఫోన్ అప్పగింత:** బాల్కొండ, జూలై 13 : బాల్కొండకు చెందిన సలావుద్దీన్ తన మొబైన్ ఫోన్‌ను నెల రోజుల క్రితం పోగొట్టుకోగా స్థానికు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించి బాధితుడికి శనివారం అప్పగించినట్లు బాల్కొండ ఎస్‌హెచ్‌వో యాసిర్ అరాఫత్ తెలిపారు.
- **తాగునీటి సమస్య పరిష్కారం:** బోధన్ రూరల్, జూలై 13: బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో 7, 8, 9 వ వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ తాగునీటి కోసం సింగిల్ ఫేస్ మోటర్‌ను ఏర్పాటు చేయించారు. శనివారం మోటర్‌ను స్టార్ట్ చేసి సమస్య తలెత్తకుండా చూ శారు. కార్యక్రమంలో గ్రామస్తులు సంతోష్‌నాయక్, బాబు పాల్గొన్నారు.
- **దాడిలో గాయపడిన వ్యక్తి మృతి:** ఆర్మూర్‌టౌన్, జూలై 13: అన్నదమ్ముల దాడిలో తీవ్రంగా గాయపడిన ఒకరు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పట్టణంలోని మామిడిపల్లికి చెందిన అన్నదమ్ములు గంగాధర్, నర్సయ్య ప్లాట్ విషయంలో శుక్రవారం గొడవపడగా.. తమ్ముడు గంగాధర్ కర్రతో అన్న నర్సయ్య(36)ను బలంగా కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. కుటుంబసభ్యులు జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో రవి కుమార్ తెలిపారు.
- **చెత్తను తరలించాలి:** ఏర్గట్ల, జూలై 13: మండలంలోని అన్ని గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే ట్రాక్టర్ ద్వారా తరలించాలని ఎంపీవో శివచరణ్ .. పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. చెత్త కుప్పలను తొలగిస్తూ మురికి కాల్వలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పేర్కొన్నారు.
- **విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్